వ్యవసాయ శాఖలో ముదిరిన పంచాయితీ
ఇంటర్ హాల్‌టికెట్లపై క్యూఆర్‌కోడ్
గురుకుల విద్యార్థినులను కరిచిన ఎలుకలు
తహసీల్దార్‌కు సైబర్ నేరగాళ్ల బురిడీ!
రుణాలపై వడ్డీరేట్లు తగ్గించిన ఎస్బీఐ
....లోపలిపేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA






పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



ఆదివారం SUNDAY 16.2.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 14+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 232 ‖ వెల (Price) రూ.8.00


చవితి

ఆదివారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 6-18. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: చవితి రాత్రి 2-16 వరకు. నక్షత్రం: హస్త తెల్లవారుజామున 4-31 వరకు. వర్జ్యం: ఉదయం 11-03 నుంచి పగలు 12-50 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 6-17 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-44 నుంచి సాయంత్రం 5-30 వరకు. అమృతకాలం: రాత్రి 9-48 నుంచి రాత్రి 11-35 వరకు. సంకష్టహర చతుర్థి, చంద్రోదయం రాత్రి 9-27 గంటలకు.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline




## అట్టుడికిన గుమ్మడిదల

**డంపింగ్‌యార్డు ముట్టడికి రైతులు, మహిళల యత్నం**

**అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు.. పరిస్థితి ఉద్రిక్తం**

*ప్యారానగర్ అటవీ ప్రాంతంలో డంపింగ్‌యార్డు ఏర్పాటు వద్దని డిమాండ్ చేస్తూ కొనసాగిన ఆందోళనలతో గుమ్మడిదల మండలం శనివారం అట్టుడికింది. బాధిత గ్రామాల ప్రజలు, రైతులు, మహిళా సంఘాలు వందల సంఖ్యలో ఆటోలు, ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీలు తీశారు. డంపింగ్‌యార్డు ముట్టడికి వెళ్తుండగా అడుగడుగునా పోలీసులు అడ్డుకోవడంతో మండలవ్యాప్తంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది.*



## అభిమాన నేతతో అక్షరాభ్యాసం

*గజ్వేల్‌కు చెందిన కొమ్ము నవీన్‌కుమార్ తన కొడుకు రోహన్‌తేజ్‌కు కేసీఆర్ చేతులమీదుగా ఎర్రవెల్లిలోని నివాసంలో శనివారం అక్షరాభ్యాసం చేయించారు. కేసీఆరే తనకు గురువు, దైవమని అందుకే తన కొడుకుకు ఆయన చేతులమీదుగా అక్షరాభ్యాసం చేయించానని నవీన్‌కుమార్ తెలిపారు.*

## బీఆర్‌ఎస్ హెచ్చరిక

*సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పనుల్లో పెరిగిన వేగం*

# సర్కారులో కదలిక



*సంగారెడ్డి జిల్లా మనూరు మండలం బోరంచలో బసవేశ్వర ఎత్తిపోతల పంప్‌హౌస్ నిర్మాణం కోసం ప్రారంభమైన భూమి తవ్వకం పనులు*

- బసవేశ్వర పంప్‌హౌస్ కోసం సంగారెడ్డి జిల్లా బోరంచలో తవ్వకం పనులు షురూ
- సంగమేశ్వర ఎత్తిపోతల పథకం పనుల ప్రారంభానికి యుద్ధప్రాతిపదికన చర్యలు
- ప్రాజెక్టుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి ఇటీవల కేసీఆర్ పిలుపు
- హరీశ్‌రావు ఆధ్వర్యంలో కార్యాచరణ
- బీఆర్‌ఎస్ పోరుబాటతో హడలిన సర్కార్

బీఆర్‌ఎస్ ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర లిఫ్టులను మంజూరు చేస్తే కాంగ్రెస్ సర్కారు పనులు ఆపి రైతులను ఎందుకు గోస పెడుతున్నది? ప్రాజెక్టుల కోసం రెండు నియోజకవర్గాల ప్రజలను సమీకరించి హరీశ్‌రావు పెద్ద ఎత్తున దండయాత్ర చెయ్యాలె. ప్రత్యక్ష ప్రజాపోరాటాలు లేవదీసి ప్రభుత్వం మెడలు వంచాలె. నేను కూడా మీతోనే ఉంటా..

**-జనవరి 31న సంగారెడ్డి జిల్లా మేదపల్లి కార్యకర్తలతో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్**

సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తిచేసే దాకా ఉమ్మడి కార్యాచరణను అమలు చేస్తూ కాంగ్రెస్ సర్కారు తీరును ఎండగడదాం. నీటి కోసం మరో పోరాటానికి సిద్ధమవుదాం. రైతులకు మేలు జరిగేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడదాం.

**- ఫిబ్రవరి 14న సంగారెడ్డి జిల్లా పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో హరీశ్**

సంగారెడ్డి, ఫిబ్రవరి 15(నమస్తే తెలంగాణ): సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల విషయంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఇటీవల బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చింది. నిలిపివేసిన సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులను తిరిగి ప్రారంభించింది. సంగారెడ్డి జిల్లా మనూరు మండలం బోరంచలో 12 ఎకరాల్లో పంప్‌హౌస్ నిర్మాణం కోసం తవ్వకం పనులను తిరిగి ప్రారంభించింది. సంగమేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనుల ప్రారంభానికి కూడా సాగునీటి పారుదలశాఖ చర్యలు ప్రారంభించింది. భూసేకరణ అడ్డంకులు తొలగించి నిర్మాణ పనులు సత్వరం ప్రారంభించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. సంగారెడ్డి జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సంగమేశ్వర, 12వ పేజీలో

**ఇప్పటికి రాలిన మట్టిపూలు 428**

## మరో రైతు ఆత్మహత్య



దిగుబడులు రాక ఆందోళన
అప్పులు తీర్చలేక మనస్తాపం
భూపాలపల్లి జిల్లాలో విషాదం

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 15: దిగుబడులు రాక.. అప్పులు తీర్చలేక ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం చోటుచేసుకున్నది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేటకు చెందిన పండుగ కొమురయ్య (65) తనకున్న పది ఎకరాల 10వ పేజీలో

# పేదల సేవకు కదులుదాం

రేపు కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా సామాజిక సేవలో పాలు పంచుకుందాం

**మొక్కలు నాటాలి.. రక్తదానాలు చేయాలి.. బీఆర్‌ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**



హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని సూచించారు. అలుపెరగని పోరాటంతో తెలంగాణను సాధించి పదేండ్ల పాలనలో అన్నిరంగాల్లో అగ్రభాగాన నిలిపిన కేసీఆర్ బర్త్‌డేను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ నాయకులు తోచిన మేరకు అన్నార్థులకు సాయం చేయాలని కోరారు. వాడవాడలా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు. రక్తదానం చేసేందుకు కార్యకర్తలు ముందుకురావాలని కోరారు. దవాఖానల్లో 2వ పేజీలో






**విద్యుత్తు ఏడీఈ ఆస్తులు**

# 100 కోట్లపైనే!


**లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన అధికారి సతీశ్**

**ఆయన ఇంటితో పాటు పలుచోట్ల ఏసీబీ సోదాలు** 3

**జయలలిత ఖజానాలో**

## 4 వేల కోట్లు

**తమిళనాడుకు అప్పగించిన కర్ణాటక** 7



*వాళ్లందరికీ నా కుర్చీపైనే ఆశ*

# నా పక్కనున్నోళ్లే పని చేయనిస్తలేరు!



- వాళ్లు పని చేస్తలేరు.. నన్ను చేయనిస్తలేరు
- నన్ను కొందరు అంగీకరించకపోవచ్చు
- పార్టీ తరఫున ప్రజలకు హామీలిచ్చింది నేనే
- నెరవేర్చకపోతే ప్రశ్నించేది కూడా నన్నే
- ఢిల్లీ వేదికగా మీడియా చిట్‌చాట్‌లో రేవంత్
- బట్టబయలైన కాంగ్రెస్ గ్రూప్ తగాదాలు
- రాహుల్‌తో భేటీ.. గ్యాప్ లేదని చెప్పే యత్నం
- కులగణన, క్యాబినెట్‌పై చర్చించినట్టు వెల్లడి

*నేను కుర్చీలో కూర్చొని నా ఎదురుగా కుర్చీ వేసుకొని కూర్చోండి అంటే వినేవాళ్లే లేరు. నా కుర్చీపైనే ఇంకో కుర్చీ వేసుకొని కూర్చుందామనుకునేవాళ్లే ఉన్నారు. అట్లా సాధ్యం కాదు కదా? చెప్పేవాళ్లే ఎక్కువ ఉన్నారు. మనం చెప్తే వినేవాళ్లు ఏరి?*

**-ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్, ఫిబ్రవరి 15(నమస్తే తెలంగాణ) : ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్‌లోని గ్రూపు రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేసినట్టు తెలిసింది. 'నా పక్కనున్న వాళ్లే పని చేయనిస్తలేరు. వాళ్లు చేస్తలేరు.. నన్ను చేయనిస్తలేరు. వాళ్లంతా నా కుర్చీ కోసం ఆశపడుతున్నారు. అందు కోసం ప్రయత్నం చేస్తున్నరు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేసినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది.పార్టీలో సమన్వయ లోపం, ఎంపీల మధ్య అవగాహన లేకపోవడం గురించి మీడియా ప్రతినిధులతో 11వ పేజీలో








## సర్కారుపై భగ్గుమన్న ఆటోడ్రైవర్లు

రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ర్యాలీలు
ఆర్థిక సాయం ఎప్పుడిస్తారని నిలదీత
రూ.960 కోట్లు బకాయి పడ్డారని వెల్లడి
సీఎం ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరిక 2

## కాంగ్రెస్ డిక్లరేషన్లన్నీ ఉత్తముచ్చట్లే!

హస్తం పాలనలో సామాజిక న్యాయం వట్టిమాటే
రాహుల్ చెప్పేదొకటి.. ఆచరించేది మరొకటి
ఉదయ్‌పూర్ నుంచి కామారెడ్డి వరకూ..అదే తీరు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): మాటలు కోటలు దాటుతాయి. డిక్లరేషన్ల మీద డిక్లరేషన్లను ప్రకటిస్తారు.. తీర్మానాలు కూడా చేస్తారు.. కానీ అన్నీ కాగితాల మీదనే. ఆచరణలో ఒక్కటీ అమలు కాదు. దేనికీ కట్టుబడి ఉండరు. ఏ హామీకి విలువ ఉండదు. అన్నీ నీటిమీద రాతలే. ఇది కాంగ్రెస్ పార్టీ విధానం. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ 11వ పేజీలో